## క్లుప్తంగా

### ప్రశంస పత్రం అందజేత



**గార్ల:** హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి గణితం సెమినార్‌లో గార్ల మండలం మర్రిగూడెం యూపీఎస్ గణితం ఉపాధ్యాయుడు పాపావత్ యాదగిరికి పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందజేశారు.

### కల్పనాదేవికి డాక్టరేట్



**బయ్యారం:** మండలంలోని గంధంపల్లి గ్రామానికి చెందిన గంగావత్ కల్పనాదేవి కాకతీయ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. కేయూ పరీక్షల నియంత్రణ అధికారి రాజేందర్ డాక్టరేట్‌ను ప్రకటించారు.

### కెపాసిటర్లతో విద్యుత్ ఆదా

**కేసముద్రం:** వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు వినియోగించాలని, దీంతో విద్యుత్ వాడకం ఆదా అవుతుందని విద్యుత్ శాఖ డీఈఈ విజయ్ అన్నారు. శనివారం మండలంలోని కల్వాల గ్రామంలోని వ్యవసాయ భూముల్లో పొలంబాట, విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ రాజు, రావుల మురళీ, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

### కలెక్టరేట్ వరకు పాదయాత్ర



**కురవి:** మండల కేంద్రంలో కొన్ని రోజుల నుంచి రూ.83వేలు రుణమాఫీ కాలేదని నిరసిస్తూ మండల కేంద్రంలోని గుడి సెంటర్ వద్ద నిరసన దీక్ష చేసిన రైతు బేతమళ్ల సహదేవ్ శనివారం దీక్షా శిబిరం నుంచి నాగలి భుజాన పెట్టుకుని మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్రగా వెళ్లారు. ఈసందర్భంగా టీయుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. దళిత రైతు సహదేవ్ రుణమాఫీ కోసం శాంతియుత ఆందోళన చేస్తున్నాడని, వెంటనే రుణమాఫీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కుర్ర మహేష్, నూతక్కి సాంబశివరావు, ఖాజా, మిర్యాల శ్రీనివాస్, సయ్యద్ ఖాజా సంఘీభావం తెలిపారు.

### చిరువ్యాపారులకు అండగా ఉంటాం

**తొర్రూరు:** చిరువ్యాపారులకు అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రామ్మోహన్‌రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలో చిరువ్యాపారులను శనివారం బీజేపీ నాయకులు కలిశారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. తొర్రూరు రహదారి పక్కన 40 ఏళ్లుగా డబ్బాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న వారిని తొలగించాలని చూసే చర్యలు సరికాదన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు నవీన్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు,

### సభను జయప్రదం చేయాలి

**నెల్లికుదురు:** సీపీఐ 99వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 26న మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ, 30న నల్లగొండలో నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి బైస స్వామి తెలిపాడు. శనివారం మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అల్వాల అయిలయ్య, తూటి వెంకట్‌రెడ్డి, చిర్ర సత్యనారాయణ, కొట్టె లక్ష్మి, ఉప్పయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### మహిళ ఆత్మహత్యాయత్నం

**కురవి:** భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ మనస్తాపానికి గురై ఓ వివాహిత ఒంటిపై మంచినూనె పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలోని తట్టుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. తట్టుపల్లి గ్రామానికి చెందిన బోనాల రవి కుటుంబంతో ఖమ్మంలో పెయింటింగ్ పనిచేస్తు జీవిస్తున్నాడు. అప్పుడప్పుడు సొంత ఊరు తట్టుపల్లికి కుటుంబంతో వస్తుంటారు. గ్రామంలోని డబుల్‌బెడ్రూం కాలనీలో ఉండే ఇంటికి రెండు రోజుల క్రితం వచ్చారు. ఈక్రమంలో శుక్రవారం బోనాల రవి భార్య కళమ్మ ఒంటిపై మంచినూనె పోసుకుని నిప్పంటించుకుంది. శరీరం 70శాతం కాలిపోయిందని కాలనీ వాసులు తెలిపారు. అదే రాత్రి హుటాహుటిన ఖమ్మంకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

# జీపీ నిర్మాణాలకు మోక్షమెప్పుడో?

- అద్దె భవనాల్లో కొనసాగింపు
- ఇబ్బంది పడుతున్న ప్రజలు



రూప్లాతండాలో అద్దె ఇంట్లో నడుస్తున్న జీపీ

**నర్సింహులపేట:** మండలంలోని 22 గ్రామాల్లో 11 గ్రామ పంచాయతీలకు జీపీ కార్యాలయాల భవనం లేక అరకొర వసతులతో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వంలో సర్పంచ్‌లు, అధికారులు అద్దె భవనాల్లో నడిపించారు. పిల్లలు లేక పాఠశాలలు ఖాళీగా ఉన్న నర్సింహపురం బంజర, అమర్ సింగ్‌తండా, గోల్‌బొడ్కతండా జీపీలు పాఠశాలల్లోనే నడుస్తున్నాయి. గత సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసే చివరి దశలో జీపీ భవనాలు లేని గ్రామాలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఒక్కొక్క నూతన జీపీ నిర్మాణానికి రూ.20లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నిర్మాణాల కోసం మండలస్థాయి అధికారులు స్థలాల పరిశీలన చేశారు. నిర్మాణాల కోసం మంజూరు కాపీలు ఇవ్వకపోవడం, నిధులు మంజూరు చేయకపోవడంతో అప్పటి సర్పంచ్‌లు పనులు చేయడంలో వెనుకంజ వేశారు. గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు రాక, అద్దె భవనాలకు నెలవారీగా కిరాయిలు చెల్లించడానికి నిధులు రాక సర్పంచ్‌లు ఇబ్బందులు పడ్డారు. గోల్‌బొడ్కతండా జీపీ నూతన భవనంను ఐటీడీఏ కింద అప్పటి సర్పంచ్ కిషన్‌నాయక్ నిర్మాణం చేశారు. తండాలను జీపీలుగా ప్రకటించినా జీపీ భవనాల నిర్మాణం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నూతన సర్పంచ్‌లు వచ్చేసరికైనా గ్రామాల్లో నూతన జీపీలకు నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టాలని నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

## ఏఎన్ఎం పరీక్షను రద్దు చేయాలి



రాస్తారోకో చేస్తున్న ఏఎన్‌ఎంలు

**నెహ్రూసెంటర్:** సెకండ్ ఏఎన్‌ఎంల సమస్యలను పరిష్కరించాలని, ఈనెల 29వ తేదీన ఏఎన్‌ఎంలకు నిర్వహించే పరీక్షను రద్దు చేసి ఏఎన్‌ఎంలను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరికుంట్ల నాగన్న, ఏఎన్‌ఎంల యూనియన్ జిల్లా నాయకురాలు జ్యోతి డిమాండ్ చేశాడు. జిల్లా కేంద్రంలో ఏఎన్‌ఎంలు శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారిన సమస్యలను పరిష్కారం కావడం లేదని, పనిభారం తగ్గించాలని, సబ్‌సెంటర్లను పెంచాలని, యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నజీమా, విజయకుమారి, సుమలత, అశ్విని, దీన, భవిత, పార్వతి, సునీత, ఉమా, హరిత, మేరి, మేరమ్మ పాల్గొన్నారు.

## లౌకిక ప్రజాస్వామిక శక్తులపై దాడులు

- న్యూడెమోక్రసీ కేంద్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

**గార్ల:** ప్రధాని నరేంద్రమోదీ పాలనలో పార్లమెంటరీ పాసిజం అమలవుతుందని, లౌకిక ప్రజాస్వామిక శక్తులపై దాడులు తీవ్రతరమయ్యాయని న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు. గార్లలోని వర్తకసంఘం భవనంలో జరిగిన ఏఐకేఎంఎస్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 2026 నాటికి మావోయిస్టులు, వామపక్ష తీవ్రవాదులు లేని భారతదేశాన్ని నిర్మిస్తామని ఇటీవల హోంమంత్రి అమిత్ షా ప్రకటించడం సబబు కాదన్నారు. శిక్షణ తరగతుల్లో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య, ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, ఎన్‌డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గోవర్ధన్, గట్టి కృష్ణ, మురళీకృష్ణ, దేవేందర్, బాలరాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

## అన్నమయ్య ఇంటిని పునర్నిర్మించాలి



మాట్లాడుతున్న మహేందర్

**మహబూబాబాద్ రూరల్:** తిరుపతిలో కూల్చివేసిన అన్నమయ్య ఇంటిని పునర్నిర్మించి అన్నమయ్య, హనుమంతుడి విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నమయ్య కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంపటి మహేందర్ కోరారు. మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల తిరుపతి దేవస్థానముల పరిధిలోని శ్రీవెంకటేశ్వరస్వామివారి సన్నిధిలో గల అన్నమయ్య ఇంటిని కూల్చివేయటం విచారకరమన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలలోను అనుబంధ దేవాలయాల్లోను భజన, కోలాట బృందాలకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కళాకారులకు ప్రయాణ ఖర్చులు అందించి పని కల్పించాలని, భజన, కోలాటం నేర్పించే గురువులకు ప్రతినెల రూ.10వేల గౌరవ వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు కురియాల పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి కంద్రాతి నాగలక్ష్మి, నర్సమ్మ, సైదమ్మ, ఉమా, మంజుల, అశ్విని, ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి నెట్‌బాల్ ఎంపిక పోటీలు

**కేసముద్రం:** మండలంలోని కల్వాల జెడ్పీహైస్కూల్‌లో సీఎం కప్‌లో భాగంగా జిల్లాస్థాయి నెట్‌బాల్ (సీనియర్స్) ఎంపిక పోటీలను శనివారం నిర్వహించారు. ఈమేరకు విజేతలకు బహుమతులను అందజేశారు. విజేతలుగా నిలిచిన వారు ఈనెల 31, జనవరి 1,2 వ తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో ఆడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, తహసీల్దార్ దామోదర్, డీవైఎస్‌ఓ జ్యోతి, ఎంపీడీఓ క్రాంతి, ఎస్సై మురళీధర్‌రాజు, కేసముద్రం, ధన్నసరి సొసైటీ వైస్ చైర్మన్‌లు అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, దామరకొండ ప్రవీణ్‌కుమార్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌ఎంలు బండారు నరేందర్, వీరారెడ్డి, నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.



కేసముద్రం: పోటీలకు హాజరైన క్రీడాకారులు

**దోర్నకల్:** స్థానిక బిషప్ కాంపౌండ్‌లో శనివారం సీఎం కప్‌లో భాగంగా జిల్లా ఫుట్‌బాల్ బాలుర, బాలికల జట్లను ఎంపిక చేశారు. టోర్నమెంట్‌ను మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, తహసీల్దారు కృష్ణవేణి, ఎంపీడీఓ శ్రీనివాస నాయక్, క్రీడాధికారి రవికుమార్, పీడీలు విజయచందర్, శ్రీను, సునీల్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు




సీఐటీయూలో చేరిన ఆశ కార్యకర్తలు

**మహబూబాబాద్ రూరల్ :** ఆశకార్మికుల సమస్యలపై సీఐటీయూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి అన్నారు. మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఆశ కార్యకర్తలు శనివారం సీఐటీయూలో చేరారు. రాష్ట్ర వ్యాప్త బస్సుజాతా ప్రారంభమై ఈనెల 28వ తేదీన మహబూబాబాద్ చేరుకుంటుందని తెలిపారు. జిల్లాలోని ఆశవర్కర్లు బస్సుజాతాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న పాల్గొన్నారు.

## అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**నెహ్రూసెంటర్:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ డిమాండ్ చేశారు. శనివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. కార్యక్రమంలో ఎండి.ఫరీద్, డీవై గిరి, భీమానాయక్, కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

**దోర్నకల్:** అమిత్‌షాపై కఠిన చర్య తీసుకోవాలని అంబేద్కర్ సేవా సంఘం ప్రతినిధులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, పాడుగు నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## కులాల లెక్కలు తేల్చాలి

**నెల్లికుదురు:** దేశవ్యాప్తంగా నిర్వహించే జనాభా లెక్కల్లో దేశవ్యాప్తంగా వివిధ కులాల లెక్కలు (సమగ్ర కులగణన) తేల్చే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గిరగాని భిక్షపతి గౌడ్ కోరారు. ఈమేరకు శనివారం ఢిల్లీలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ రాజ్యసభ సభ్యుడు డి.రాజాకు, మాజీ రాజ్య సభ సభ్యుడు అజీజ్ పాషాలకు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర బృందం తరపున న్యూఢిల్లీలోని సీపీఐ జాతీయ కార్యాలయం అజయ్ కుమార్ గోష్ భవన్‌లో వినతిపత్రం అందించారు.

## వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నెహ్రూసెంటర్: ఆక్సిజన్ సిలిండర్లను అందజేస్తున్న బాణాల శ్రీనివాస్



కురవి: కేక్ కట్ చేస్తున్న అభిమానులు

**నెహ్రూసెంటర్/దోర్నకల్:** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రానికి చెందిన శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకుడు బాణాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అదే విధంగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి ఒకరోజుకు సరిపడా 40ఆక్సిజన్ సిలిండర్లను అందజేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డీసీహెచ్ఎస్ భూక్య వెంకట్రాములు, ఆర్ఎంఓ జగదీశ్వర్ పాల్గొన్నారు.

**కురవి:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రాత్రి కురవి మండల కేంద్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అభిమాని అనురాధ ఏజెన్సీస్ యజమాని గజ్జెల వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# గణితంపై ఆసక్తి పెంపొందించుకోవాలి

గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు గణిత రంగోలి, గణిత ప్రతిభ పరీక్ష, క్విజ్, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు గణితంపై ఆసక్తిని పెంపొందించుకోవడం ద్వారా వారిలో మేధాశక్తి పెరుగుతుందన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి పాఠశాలలో గణిత దినోత్సవం..



కేసముద్రం: గణిత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



మరిపెడ రూరల్: వీరారం హైస్కూల్‌లో..



తొర్రూరు: నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



చిన్నగూడూరు: జయ్యారం పాఠశాలలో..



గార్ల నిర్మలా హైస్కూల్‌లో..



దంతాలపల్లి: సున్నా ఆకృతిలో విద్యార్థులు



మహబూబాబాద్ అర్బన్: గణిత రంగోలి పోటీలు



దోర్నకల్‌లో..



కురవి: గణిత ఉపాధ్యాయులకు సత్కారం..

## సంక్షిప్త సమాచారం

### రేపు కౌన్సిల్ సమావేశం

**మహబూబాబాద్ అర్బన్:** ఈనెల 23 తేదీన సోమవారం మానుకోట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వార్డు సభ్యుల కౌన్సిల్ సమావేశం ఉదయం 10:30గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవీందర్ శనివారం తెలిపారు. వార్డు కౌన్సిలర్లు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### కోతుల పట్టివేత

**గూడూరు:** కోతుల బెడద నుంచి గ్రామస్తులకు ఉపశమనం కల్పించి, అభివృద్ధికి పాటుపడడమే లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్ ఆవరణలో శనివారం ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు 95 శాతం కోతులు పట్టించి దట్టమైన అడవిలో వదిలేశామన్నారు.

### విద్యార్థులకు పుస్తకాల వితరణ

**మరిపెడ రూరల్:** మండలంలోని గుండెపుడి జెడ్పీహెచ్ఎస్ 10వ తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, దాత నూకల కిషన్‌రెడ్డి రూ.8వేలు విలువ చేసే ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను శనివారం వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మురళీకృష్ణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం

**మహబూబాబాద్ అర్బన్:** జిల్లా కేంద్రంలోని కంకరబోర్డు ప్రభుత్వ పాఠశాలకు మానుకోటలో ఎస్‌బీఐ బ్యాంక్‌లో పనిచేసిన గుడిబోయిన జగన్నాథం జయంతిని పురస్కరించుకొని కుమారులు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రసాద్‌రావు, గోపికృష్ణ, మాధవరావు, హెచ్‌ఎం కోట్యానాయక్ పాల్గొన్నారు.

### బీరు సీసాలో పాకురు, చెత్త

**గూడూరు:** బీరు సీసాలో పాకురు, చెత్త కనిపించడంతో మద్యం ప్రియుడు అవాక్కయిన సంఘటన మండల కేంద్రంలోని ఓ మద్యం షాపులో శనివారం జరిగింది. ఈసంఘటనను వెంటనే మద్యం ప్రియుడు వాట్సాప్ గ్రూప్‌లో అప్‌లోడ్ చేయడంతో చెక్కర్లు కొట్టింది. ఎక్సైజ్ అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

### పిల్లలపై శ్రద్ధవహించాలి

**దంతాలపల్లి:** పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించినప్పుడే పిల్లల భవిష్యత్ బాగుంటుందని ఎంఈఓ శ్రీదేవి అన్నారు. మండలంలోని దాట్ల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశం, గణిత దినోత్సవ వేడుకల్లో శనివారం పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కృష్ణయ్య, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, స్వప్న, రమేశ్, ప్రేమ్‌కుమార్, రామయ్య పాల్గొన్నారు.

### స్టడీ మెటీరియల్ పంపిణీ

**దోర్నకల్:** స్థానిక కస్తూర్బా పాఠశాలతోపాటు జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు శనివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఈఓ రవీందర్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మానాయక్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అప్పారావు, మధు, యశోధర్‌జైన్, సురేందర్‌జైన్ పాల్గొన్నారు.

### ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం

**దోర్నకల్:** ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటాలు సాగిస్తున్నామని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి తెలిపారు. దోర్నకల్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26న సీపీఐ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామగ్రామాన పార్టీ జెండాలు ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

### సరస్వతి విగ్రహం ఆవిష్కరణ

**మహబూబాబాద్ అర్బన్:** మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో వాసవి కపుల్స్ మానుకోట ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహాన్ని క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాలె యోగేశ్వర్‌రావు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ కపుల్స్ అధ్యక్షుడు శ్రీనివాస్, సెక్రటరీ సదాశివుడు, శ్రీనివాస్, వేణుగోపాల్, విజయ్, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ

**మహబూబాబాద్ అర్బన్:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని శనిగపురంలో కాంగ్రెస్ నాయకుడు రాములు నాయక్ విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు.

### వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

**గూడూరు:** కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని నేడు (ఆదివారం) వరంగల్‌లో జరిగే కాకతీ కదనభేరీ వాల్‌పోస్టర్లను శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, ఎక్సైజ్, పోలీసుస్టేషన్‌లలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు గజ్జి మల్లేష్, బత్తుల శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### చదువుపై శ్రద్ధ వహించాలి

**కేసముద్రం:** ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అప్పుడే భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఎస్సై మురళీధర్‌రాజు అన్నారు. శనివారం మండలంలోని కల్వాల మోడల్ స్కూల్‌లో తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నవీన్, కేసముద్రం పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ శిరీష, అశోక్‌రెడ్డి, పాల్గొన్నారు.

### రెగ్యులరైజ్ చేయాలి

**మహబూబాబాద్ అర్బన్:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సమగ్ర శిక్షా ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని మాజీ ఎంపీ కవిత అన్నారు. జిల్లా కేంద్రంలోని సమగ్రశిక్ష ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెను శనివారం మాజీ ఎంపీ కవిత సందర్శించి మద్దతూ తెలిపి మాట్లాడారు.

### ఇసుక ట్రాక్టర్ల బైండోవర్‌కు యత్నం

**చిన్నగూడూరు:** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో పట్టుబడి ఉన్న రెండు ఇసుక ట్రాక్టర్లను శనివారం పోలీసులు బైండోవర్‌కు యత్నించగా ట్రాక్టర్ల యజమానులు అడ్డుపడి నిరాకరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ట్రాక్టర్ యజమానులు, పోలీసులకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది.

### ఎంపీకి సన్మానం

**మహబూబాబాద్ రూరల్:** జిల్లా రవాణా శాఖ అధికారి భద్రునాయక్ బదిలీ కావడంపై పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాంనాయక్ సహకరించిన విధానం మరచిపోలేనిదని జిల్లాకు చెందిన వివిధ వాహనాల డ్రైవర్లు, యూనియన్ కార్మికులు అన్నారు. అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో శనివారం వాహనాల డ్రైవర్లు, యూనియన్ కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.

## మహాసభలను విజయవంతం చేయాలి

**నెహ్రూసెంటర్:** ఆటో, మోటారు రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిల్లకంటి సూర్యం అన్నారు. ఈనెల 22వ తేదీన సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటారు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటేష్, మురళీ, బాలు, వీరన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

**మరిపెడ రూరల్ దంతాలపల్లి:** పోరాటాల గడ్డ నల్లగొండలో ఈనెల 28, 29, 30 జరిగే టీఎస్ యూటీఎఫ్ మహాసభలకు జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి జనార్దనాచారి అన్నారు. శనివారం మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు లింగనాయక్, సీహెచ్ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి ఈదురు రమేశ్ పాల్గొన్నారు.